జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 12 | సెప్టెంబర్ | 2025 ◆ పేజీలు : 4

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించెందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి,ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని అన్నారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బందిని అధనంగా

మిగతా 2 లో...



### ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడుకోవాలి

- అటవీ అమర వీరులకు అడవుల సంరక్షణయే నిజమైన నివాళి
- అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ–వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో



# అటవీ అమరవీరుల త్యాగం మరువలేనిది

### ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి, సెప్టెంబర్11(ప్రజాజ్యోతి):** అటవీ శాఖలో అటవీ అధికారుల త్యాగం మరువలేనిదని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం అటవీ అమరవీరుల దినోత్సవం పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసనసభ్యురాలు హాజరైనారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కోసం మౌనం పాటించారు. ఆమె మాట్లాడుతూ అడవిని కాపాడుటంలో అధికారులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా,అడవిని కాపాడుతున్నారని, అడవి ఉండటం దాని వలన ఎంతో ఉపయోగం ఉన్నదని, వర్షాలు సక్రమంగా పడాలంటే అడవిని కాపాడుకోవాలని, మొక్కల పెంపకం

మిగతా 2 లో...

## పలు డివిజన్లను పర్యటించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** గురువారం శానిటేషన్ విజిట్ లో భాగంగా ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య 54,55, 46వ డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా మెయిన్ రోడ్లు, వాటి పక్కన ఉన్న డ్రైన్లు శుభ్రపరిచే పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్నది ప్రత్యక్షంగా పరిశీలించారు. కమిషనర్ స్థానిక ప్రజలతో మాట్లాడి, ప్రతిరోజూ ఆటో,ట్రాక్టర్ ఇంటి దగ్గరికి వస్తుందా లేదా,కాలువలు శుభ్రం జరుగుతున్నాయా అని ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అలాగే వర్కర్ల వద్దకు

మిగతా 2 లో...

## గ్రావెల్ తవ్వకాలపై మైనింగ్ అధికారుల మెరుపు దాడులు

- అనుమతులు లేకుండా విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు
- ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయలు గండికొడుతున్నట్లు గుర్తించిన అధికారులు



**బోనకల్, సప్టెంబర్ 11,( ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నట్లు ప్రజాజ్యోతి దినపత్రికలో వచ్చిన వార్తా కథనాలకు స్పందించిన జిల్లా మైనింగ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు,వివరాలు పరిశీలిస్తే గత కొన్ని నెలలుగా మండల పరిధిలోని

మిగతా 2 లో...

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్

(మొదటి పేజీ తరువాయి...)

నియమించాలని అన్నారు. ముఖ్యంగా నిత్యం ప్రజల మధ్య వుండి బాధ్యతలు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు ప్రజలతో వివాదాలకు పోకుండా మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని అన్నారు. అదే విదంగా ఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు. బాడీవార్మ్ కెమెరాలు ఉపయెగించాలని సూచించారు.సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థల, మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా, ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.

## అటవీ అమరవీరుల త్యాగం మరువలేనిది: ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)



గిరిజనులతో అటు విశాఖ అధికారులు అనుసరించాల్సిన పద్ధతులు, అడవులను దోచుకునే వారిపై కఠిన చర్యలు, కొన్నికొన్ని పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అడవి కోసం త్యాగం చేసిన మహనీయులందరికీ అభినందనలు అని తెలియజేశారు. అనంతరం అటవీ అధికారులకు రెయిన్ కోట్ ,టార్చ్ లైట్ ,వాటర్ బాటిల్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి అని శెట్టి రఘు ఎఫ్డిఓ మంజుల ఎఫ్ఆర్ఓ స్నేహలత, ఉమా, డి ఆర్ ఓ రామ్ సింగ్ శ్రీను ఎఫ్ఎస్ఓ నాగరాజు బీట్ ఆఫీసర్లు అటవీ సిబ్బంది తోపాటు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా,చల్లగుళ్ల కృష్ణయ్య, గఫార్ భాస్కర్ నాగుల్ మీరా తోట సుశీల రాణి తదితరులు ఉన్నారు.

## పలు డివిజన్లను పర్యటించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

(మొదటి పేజీ తరువాయి...)

వెళ్లి రోజువారీ వర్కర్లు హాజరు,ఎక్కడ పనిచేస్తున్నారు, ఏ పనులు నిర్వహిస్తున్నారు, అనే వివరాలను పరిశీలించారు.అనంతరం ఆయా డివిజన్ల అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, హాజరైన సిబ్బంది వివరాలు పరిశీలించారు.సానిటరీ సూపర్వైజర్ లతో మాట్లాడి,ఆటోలు,ట్రాక్టర్లు రోజూ ఎక్కడ పనిచేస్తున్నాయి, ఎన్ని వాహనాలు అందుబాటులో ఉన్నాయి, పనికి రాని వాహనాలు ఏమైనా ఉన్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉదయం 5:30 గంటలకు వాహనాలు తప్పనిసరిగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, ఆ పనులపై సానిటరీ సూపర్వైజర్ నేరుగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ప్రతిరోజూ డిప్యూటీ కమిషనర్,అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కనీసం 15 డివిజన్లలో తప్పనిసరిగా విజిట్ చేసి, శానిటేషన్ పనులపై రిపోర్ట్ అందించాలి ఆదేశించారు. అన్ని డివిజన్లలో శానిటేషన్ పకడ్బందీగా జరుగడానికి కఠిన చర్యలు తీసుకుంటాను అని , నేను స్వయంగా ప్రతిరోజూ రాండమ్ గా కొన్ని డివిజన్లను ముందస్తు సమాచారం ఇవ్వకుండా పర్యటిస్తాను ఎక్కడైనా లోపాలు కనిపిస్తే సంబంధిత అధికారులు,సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది" అని హెచ్చరించారు.

## గ్రావెల్ తవ్వకాలపై మైనింగ్ అధికారుల మెరుపు దాడులు

(మొదటి పేజీ తరువాయి...)

లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబర్ గల భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం మైనింగ్ శాఖ రాయల్టీ ఇనస్పెక్టర్ పంపాటి నాగరాజు,టెక్నికల్ అసిస్టెంట్ గూగులోత్ సంతోష్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ మైథిలితో కలిసి మెరుపు దాడులు చేశారు, అప్పటికే అధికారులు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న వారు అక్కడి నుంచి పరారవ్వడంతో సంఘటన స్థలంలో ఉన్న 220క్రేన్,ఒక జేసిబిలతో పెద్దప్రోలు కోటయ్య,ముదిగొండకి చెందిన రాములు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు పాల్పడుతున్నట్లు గుర్తించారు,అధికారులు కేసు నమోదు చేసి లీగల్ గా నోటీసులు అందజేస్తామని తెలిపారు,ఈ సంధర్బంగా రాయల్టీ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ అనుమతులు లేకుండా గ్రావెల్ తవ్వకాలు చేపడుతు కోట్ల రూపాయలు కొల్ల గొడుతూ ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతున్నట్లు గుర్తించారు,వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ బాధ్యతగా కాపాడుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)



టవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు.అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని,మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి–వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు.అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ తారీకు నేలకొండపల్లి తహశీల్దార్ కార్యాలయం ముట్టడి



**పాలేరు సెప్టెంబర్. 11( ప్రజా జ్యోతి).** నేలకొండపల్లి మండలం లోఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి వి హెచ్ పి ఎస్, సి హెచ్ పి ఎస్,మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముట్టడిని ఈరోజు నేలకొండపల్లి మండల కేంద్రంలోని అత్యవసర సమావేశం నిర్వహించడం ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ మాటాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 6.గ్యారంటీల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచుతాను అని బహిరంగంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు వృద్ధులకు వితంతువులు ఒంటరి మహిళలకు గీత కార్మికులకు చేనేత కార్మికులకు సమస్త పింఛన్దారులకు పెన్షన్ పెంచుతా అని 55 లక్షల మంది పింఛన్దారులతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా కూడా పింఛన్లు పెంచకుండా కాలయాపన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మన నాయకుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తాడోపేడు సోమవారం 15వ తారీకు జరగబోయే తహశీల్దార్ కార్యాలయం ముట్టడిలో ప్రతి ఒక్క పెన్షన్ దారులు భాగస్వాములు కావాలని కోరడం జరిగింది.యొక్క కార్యక్రమంలో ఎమ్మార్ పి ఎస్ సీనియర్ నాయకులు పొట్ట పింజర బాలస్వామి మాదిగఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తోళ్ళ వెంకన్న మాదిగఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయబారపు గురవయ్య మాదిగMSP మండల నాయకులు చారి శ్రీను మాదిగఎమ్మార్పీఎస్ యకులు మారేపల్లి రామదాసు మాదిగఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండెపొంగు శ్రీకాంత్ మాదిగకుక్కల లక్ష్మి మాదిగచారి పాల్గొన్నారు.

## అనాసాగరం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



**పాలేరు. సెప్టెంబర్ 11( ప్రజా జ్యోతి ) :**నేలకొండపల్లి మండలం అనాసాగరం రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వర రావు ఆరోపించారు. అనాసాగ రం పమ్మి రహదారి శిథిలా వ్యవస్థలో ఉన్న వంతెనను పలుమార్లు ఇరిగేషన్ అధికారులకు చెప్పిన పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన అనాసాగరం నుండి పమ్మి రోడ్డును సందర్శించి ప్రభుత్వము వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని రైతులు నిత్యం రాకపోకలు సాగించే రహదారి వంతెన మరమతులపైన ప్రభుత్వము నిర్లక్ష్యం వ్యవహరించడం తగదు అన్నారు.అలాగే రైతులకు అవసరమైన యూరియాను వెంటనే పంపిణీ చేయాలని రైతుల బోనస్ ప్రభు త్వం వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని అకాల వర్షాలకు నష్టపోయిన పత్తి రైతులను ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలని రైతుల పట్ల ప్రభుత్వం నిర్ల క్ష్యం వహించడం తగదన్నారు.లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు

- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మహోత్తర ఘట్టం
- సాయుధ పోరాట వారోత్సవాలను ప్రారంభించిన బాగం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** చరిత్రను వక్రీకరిస్తే తెలంగాణ జాతి క్షమించదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ పోరాటాన్ని మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, తెలంగాణ పోరాటంలో బిజెపికి ఎటువంటి పాత్ర లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభ సందర్భంగా గురువారం పాత బస్టాండ్ సమీపంలోని సాయుధ పోరాట యోధుడు, సిపిఐ అగ్ర నాయకులు నల్లమల గిరిప్రసాద్ విగ్రహానికి పూలమాలలు –వేసి వార్షికోత్సవాలను హేమంతరావు ప్రారంభించారు. పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి –ఆవిష్కరించారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత –నిజాం స్వాతంత్ర రాజుగా ప్రకటించుకున్న తర్వాత రావి నారాయణరెడ్డి, ముగ్దుం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని తెలిపారు. దేశంలో నెలకొన్న ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలను తెలంగాణ పోరాట స్ఫూర్తితో కొనసాగిస్తామన్నారు. కార్యక్రమానికి ముందు అంబేద్కర్ సెంటర్ నుంచి పాత బస్టాండ్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా,కొండపర్తి గోవింద రావు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు,రావి –శివరామకృష్ణ. తోట రామాంజనేయులు, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి –సభ్యులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, బోడా వీరన్న, ఎస్ కె సైదా, మోహన్రావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పాల్గొన్నారు.



# పలు కాలనీలను సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత



**తల్లాడ, సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీ గత కొన్నేళ్లుగా చిన్నపాటి వర్షం పడినా నీట మునిగిపోవడం, కాలనీ గృహాలలో నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను పరిష్కరించేందుకు అన్నారుగూడెం గ్రామ భాజపా నాయకుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో కాలనీవాసులు పలుమార్లు జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రాలు అందించారు. స్పందించిన కలెక్టర్ గురువారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఆశాలత ఎస్సీ కాలనీని సందర్శించారు. కాలనీవాసులు, గ్రామ పెద్దలు తమ సమస్యలను నేరుగా వివరించారు. డిపిఓ కీలక సూచనలు చేశారు. గ్రామంలోని ఎ న్ఎస్సీ కాలువకు ఇరు వైపులా సరిహద్దులు గుర్తించాలి, కాలువ మొత్తానికి ఇరువైపులా సిమెంట్ లైనింగ్ కోసం అంచనా సిద్ధం చేయాలనీ ఆదేశించారు. కాలువలకు ఇరుప్రక్కలా మురుగునీరు వెళ్ళే డ్రైనేజ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి. కాలనీలో కూడా శాశ్వత డ్రైనేజ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో తల్లాడ మండల ఎంపీడీవో సురేష్, ఎన్ఎస్పి ఏఈ ఆయేషా, మండల అధికారులు, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రమేష్, గ్రామ ప్రముఖులు ఆపతి వెంకట రామారావు, తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

- జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబ్ పాషా



**బోనకల్, సప్టెంబర్ 11, ( ప్రజాజ్యోతి ):** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ప్రామిస్ డే సెప్టెంబర్ 13న సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా పిలుపునిచ్చారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో గురువారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సెప్టెంబర్ 13 2023న టీపీసీసీ చీఫ్ గా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం ఏర్పాటై రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఎలాంటి సమస్యలు పరిష్కరించలేదని ,గత సంవత్సరం డిసెంబర్ లో సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు సమ్మె చేసిన సందర్భంలో గౌరవ ఉప–ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు సమ్మె విరమణ సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుటకు చొరవ చూపాలి అన్నారు. లేని పక్షంలో క్షేత్రస్థాయి నుంచి వస్తున్న ఒత్తిడి మేరకు దశలవారీ ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు అతి తక్కువ జీతాలతో, ఉద్యోగ భద్రత లేకుండా ఆర్థికంగా ,మానసికంగా ఇబ్బంది పడుతున్నారని ,గత డిసెంబర్ నెలలో నెలపాటు సమ్మె చేసి సీఎం ఇచ్చిన హామీని గుర్తు చేశామని ,ఆ సమ్మె విరమణ సమయంలో సీఎం ఇచ్చిన హామీలను మూడు నెలల్లో నెరవేరుస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి సమస్య పరిష్కరించబడలేదన్నారు.సమ్మె కాలాపు శాలరీని ఇంతవరకు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని కాలం గడుపుతూ, సమగ్ర శిక్ష ఉద్యోగుల కుటుంబాలను వీధిన పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం చేస్తున్న ఖర్చుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చడం పెద్ద విషయం కాదన్నారు .ఆ సంఘం మండల అధ్యక్షులు మల్లికార్జున్ సంఘ సభ్యులు మీరా ,రమేష్ , సునీత, మేరీ రాణి ,ఇంద్రకళ అబ్రహం, పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్విని యోగం చేసుకోండి



**కారేపల్లి, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి:** ఈ నెల 13వ తారీకు శనివారం నాడు నిర్వహించు లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సి ఐ బి. తిరుపతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీమార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్లో ఇరు వర్గాల కక్షిదారులు పరస్పర అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చన్నారు. రాజీపడదగిన క్రిమినల్, సివిల్ తగాదా, ఆస్తి విభజన,ఆర్థిక లావాదేవీలు, కుటుంబపరమైన సమస్యలు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం వుందని అన్నారు. చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బును వృథా చేసుకోవద్దని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కక్షి దారులకు విజ్ఞప్తి చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశానుసారం స్థానిక 46వ డివిజన్ పరిధిలోని జూబ్లీ పుర, సారధి నగర్ లలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులైన రామగిరి కృష్ణవేణి,తుల్మా రమాదేవి, వెలిశాల స్నేహలత, మోటే అనిత, అద్దంకి మమత, శ్రీలక్ష్మి , తాడూరి లక్ష్మీ కళ లకు కళ్యాణ లక్ష్మి చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల పెళ్లి సందర్భంలో వారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయార్థం కళ్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓబీసీ అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, నాయకులు జెట్ట కృష్ణయ్య కాటం యాదయ్య బాల్దే నాగేశ్వరరావు ఎమ్మే రామకృష్ణ మరాఠి బీరేష్ సెల్వం జ్ఞానేశ్వర్ గోనెల రవిశంకర్ అద్దంకి కృష్ణ మోటె వెంకన్న , తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజ్ డిజిటల్ హెచ్ ఎల్ పి,యం సి పి లపై అవగాహన





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** గురువారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని బ్యాంకు మేనేజర్స్ కు యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి డిజిటల్ హెచ్.యల్.పి, యం.సి.పి లపై ఒక రోజు అవగాహన కార్యక్రమం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్ ఇ ఆర్ పి హైదరాబాద్ టి.టి.డి.సి ఖమ్మం నందు నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన కార్యక్రమం నకు సెర్ప్,హైదరాబాద్ నుండి కే శ్రీనివాసరావు, నేషనల్ రిసోర్స్ పర్సన్, ఎన్ ఐ ఆర్ డి ఆర్.సన్యాసయ్య డి.ఆర్.డి.ఓ.,జయశ్రీ అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఖమ్మం , నీలేష్ అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి భద్రాద్రి కొత్తగూడెం భద్రాద్రి జిల్లాల లీడ్ బ్యాంకు మేనేజర్స్ యల్.డి.యం ఖమ్మం హైదరాబాద్ నుండి నరసింహా స్వామి, పీఎం ఎస్సీ ఈ ఆర్ పి బాలస్వామి, వెంకట్ పి ఎం ఎస్ ఈ ఆర్ పి , ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లోని వివిధ బ్యాంకు ల రీజనల్ మేనేజర్స్, బ్యాంకు మేనేజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్,బ్యాంకు లింకేజి డి పి యంలు ఆంజనేయులు,రంగారావు హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఈ క్రింది అంశాల గురించి చర్చించడం జరిగింది.

## చిమ్మపూడి లో ప్రజా ప్రభుత్వానికి పాలాభిషేకం



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** గత పది సంవత్సరాలుగా నిరీక్షించి మన ప్రజా ప్రభుత్వం లో పేదోడి సొంతింటి కల సహకారం అవుతున్న వేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు చిమ్మపూడి గ్రామంలో 70 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది అట్టి ఇండ్లు నిర్మించుకునే వారికి బేస్ మట్టం లెవలు పూర్తయిన వారికి ఫస్టు విడత బిల్లు లక్ష రూపాయలు మంజూరు అయినవారు ఎంతో ఆనంద పడుతున్నారు వారి ముఖాలలో చిరునవ్వు కనపడతా ఉంది దానిలో భాగంగా ఈరోజు ఎస్సీ కాలనీలో పాలాభిషేకం చేయడం జరిగినది ఎస్సీ వాసులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచినారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జానబోయిన పాపయ్య,కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కొట్టేరు నర్సిరెడ్డి,షేక్ రహీం భాష,దొంతు వెంకన్న కోటేరు శశిధర్ రెడ్డి తూము సత్యనారాయణ కన్నం నరేష్, గుండ్ల గోవర్ధన్, బలుగూరి రవి, మోదుగు ఏసులు,కోటయ్య తోట,బిక్షం కన్నం,కృష్ణయ్య బాబు మొదలగు వారు కాలనీవాసులు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

- పలు కుటుంబాల పరామర్శ



**కారేపల్లి, సెప్టెంబర్ 11, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం విస్తృతంగా పర్యటించారు. కొత్తూరు తండా గ్రామానికి చెందిన మాజీ వార్డు మాలోత్ సఖ్య తల్లి మాలోత్ కోమటి దశదిన కర్మకు హాజరై ఆమె చిత్ర పటానికి పూలతో నివాలర్పించారు. మొట్లగూడెం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గడపర్తి శ్రీను ఇటీవల మరణించడంతో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాలర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాజుమల్లాయిగూడెం గ్రామానికి చెందిన నున్నా కాంతయ్య అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. చీమలపాడు గ్రామానికి చెందిన కట్టెకోల రాంబాయి దశదిన కర్మకు హాజరై ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, మాజీ సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బాణోత్ శంకర్, నాయకులు అజ్మీర వీరన్న, ఆజ్మీరా బిక్కు లాల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పొలాగాని శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి నరేంద్ర, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వివాదాలకు సత్వర పరిష్కారం లోక్ అదాలత్



**కల్లూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :** ఈనెల 13 న సత్తుపల్లి కోర్టు ఆవరణలో జరిగే లోక్ అదాలత్ ద్వారా వివాదాలకు సత్వర పరిష్కార మార్గం అని కల్లూరు ఎస్సై డి హరిత అన్నారు. గురువారం కల్లూరు పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎ స్సై మాట్లాడుతూ యాక్సిడెంట్స్ కేసు లు, భార్యాభర్తల కేసులు, భూ వివాదాలు, చీటింగ్ కేసులు, కొట్లాట కేసు లు రాజీపడి ఇరువర్గాలు లోక్ అదాల త్ ద్వారా పాల్గొన్నట్లఆయితే ఒకే రోజున ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇరువురిని రాజీ పరిచి అంగీకార పత్రాలతో వివాదాలు లేకుండా ఇక నుంచి అయినా అందరూ మంచిగా జీవించే విధంగా ఎటువంటి కేసులు లేని జీవితాలను అనుభవించే రీతిగా లోక్ అదాలత్ ద్వారా చక్కటి మార్గమని దీనిని ప్రజలందరూ వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోగలరని ఏమైనా వివరాలు కావలసి ఉన్నట్లయితే పోలీస్ స్టేషన్ ను సంప్రదించగలరు.

## దివ్యమూర్తి ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు తుపాకుల శ్రీను



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం టౌన్ లోని 18 వ డివిజన్ లో నివాసముంటున్న తాటిపాముల దివ్యమూర్తి పలు కవితలు, గేయాలు, వ్యాసాలు వ్రాసి ప్రస్తావన సాయిబాబ పాటలు వెంకటేశ్వర బజన గీతాలతో మొదలయి జానపద గీతాలు, ప్రకృతి గీతాలు ప్రణయ గీతాలతో మొదలయి సుదూర ప్రాం తలలో గేయ రచయితల కవు లు, కళాకారుల పాటలలో పాల్గొంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాల్గొని ఎన్నో ఆ నాటి పురస్కారాలు అందుకున్నారు గత అయిదు సంవత్సరాలలో త్యాగరాయ గాన సభలో నిర్వహించిన కవులు కళాకారులకు గేయ రచయితలకు నిర్వహించిన పోటీలో పాల్గొ ని ద్వితీయ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది 2024 సంవత్సరములో గచ్చిబౌలిలో జరిగిన కార్యక్రమములో పాల్గొని ద్వితియ పురస్కారాన్ని అందుకున్నారు. 2025వ సంవత్సరం మార్చి నెలలో నిర్వహించిన భక్త రామదాసు కళాక్షేత్రం లో నాకు అంతకు ముందు వచ్చి నటు వంటి పురస్కారాలను, ట్యాలెంట్ను పరిశీలించి అత్యున్నతమైన వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ అందుకోవడం మరియు ఇదే 25 జూన్ 23వ తేదిన గ్రీన్ ఫీల్డ్ ఆ ఫ్ లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది 2019 సంవత్సరం నెల నెలా వెన్నెల వారు జరిపిన టు వంటి కార్యక్రమములో అమర వీరుల తెలంగాణ పాట పాడి వినిపించి అ మర వీరుల తెలంగాణ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది. ఇన్ని సత్కారాలను అందుకున్న వారిని గుర్తించి 18 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తుపాకు ల శ్రీను బృందం ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి ఉదయ్, సుమన్, చిలుకూరి ఉపేందర్, కృష్ణ, కాంతారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక దందాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

- ఎస్సై హరిత
- ఆంధ్ర నుండి జీరో ఇసుక దందాకు కళ్లెం వేసిన కల్లూరు పోలీసులు



**కల్లూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి:** ఇసుక అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రాష్ట్ర ప్రభుత్వ అనుమతులు లేకుండా రాష్ట్రంలోకి వస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కల్లూరు ఎస్సై డి హరిత అన్నారు. గురువారం కల్లూరు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రంలోకి అక్రమంగా ఇసుక దందాలకు పాల్పడుతున్న వారిని ఉదయం సుమారు 08:30 కు నమ్మదగిన సమాచారం మేరకు ఏ పీ నుండి ఎటువంటి అనుమతి లేకుండా కల్లూరు ఇసుక లోడుతో వచ్చిన ఏ పీ-07-టి హెచ్-3439 అను నెంబర్ గల టిప్పర్ను సీజ్ చేసి డ్రైవర్ షేక్ మస్తాన్ తండ్రి పేరు బాజీ వయస్సు 37 సంవత్సరాలు కులం: ముస్లిం వృత్తి లారీ డ్రైవర్, నివాసము: హనుమాన్ జంక్షన్ కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము మరియు ఓనర్ అడుసుమిల్లి కిశోర్ తండ్రి: మురళి, 35 సం, కమ్మ, నివాసము:- హనుమాన్ జంక్షన్, ఏ పీ లను అదుపులోకి తీసుకుని విచారించగా ఏ పీ పర్మిషన్ తీసుకున్న ఏ పీ లో అమ్మితే టన్నుకు కేవలం 600/-రూపాయలు మాత్రమే వస్తున్నాయని, ఆంధ్రాకి బార్డర్లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని కల్లూరుకు తీసుకొని పొమ్మని, అచట అయితే టన్నుకి 1100-1500 రూ వస్తాయి కల్లూరుకు వచ్చినామణి చెప్పగాన, అనుమతిలేకుండా తెలంగాణ లోకి ప్రవేశించడం నేరము కాబట్టి అట్టి త్రిప్పర్ లారీ ఏపీ-07-టి హెచ్-3439 ని ఇసుక సుమారు 40 టన్నులు తోసహా సీజ్ చేశారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- డిసెంబర్ చివరి నాటికి అంగన్వాడీ కేంద్రాలు, జిపి బిల్డింగ్స్ పూర్తి
- సాచురేషన్ పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పన
- జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్ , ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్, మున్సిపాలిటీ, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులపై క్షేత్ర స్థాయిలో చిన్న, చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లాకు మంజూరైన 41 అంగన్వాడీ కేంద్రాల్లో 40, 101 గ్రామ పంచాయతీ భవనాల్లో 70 నిర్మాణంలో ఉన్నాయని, 30 జిపి బిల్డింగ్స్, 1 అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ పనులు వేగవంతం చేస్తూ డిసెంబర్ చివరి నాటికి జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 11 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లలో 5 పూర్తి చేశామని, 4 నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని, ఫైల్ క్లియర్ చేసి త్వరగా టెండర్లు పిలవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న 940 అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌళిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్. ద్వారా సాచురేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలంలో మంజూరైన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అక్కడ విద్యుత్ స్తంభాలు, లైన్స్ తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, మధిర, పాలేరు మొదలగు ప్రాంతాలలో వర్కింగ్ ఉమెన్ హస్టల్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో చాలా కాలం నుంచి పనులు గ్రౌండ్ కాకుండా ఉన్న వాటిని రద్దు చేయాలని అన్నారు. ఆర్ అండ్ బి శాఖ పెండింగ్ పనులపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ అభివృద్ధి పనులపై అసిస్టెంట్ ఇంజనీర్లతో రెగ్యులర్ గా సమీక్ష నిర్వహించాలని, పనులు వేగవంతంగా జరిగితే సంబంధిత మంత్రులను సంప్రదించి బిల్లుల చెల్లింపులు పూర్తి అయ్యేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 50 సబ్ సెంటర్ పనుల్లో 38 పూర్తి చేశామని, వచ్చే నెల రోజుల వ్యవధిలో పెండింగ్ 12 సబ్ సెంటర్ పనులు పూర్తి చేసి వైద్య శాఖకు అప్పగించాలని అన్నారు. సిడిపి, ఎస్.డి.ఎఫ్, ఎంపి ల్యాడ్స్ క్రింద గతంలో మంజూరు చేసి గ్రౌండ్ కాని పనులను రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 80 శాతం పూర్తయిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టి త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించే సమయంలో ఇసుక చలాన్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఎం.ఐ.డి.సి. క్రింద చేపట్టిన ఖమ్మం జనరల్ ఆసుపత్రి టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని న్నారు. ఈ.డబ్ల్యు.ఐ.డి.సి. క్రింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. టేకులపల్లి డైట్ కాలేజీ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయని, వీటికి అవసరమైన సవరణ అంచనా ఆమోదింపచేసుకొని మార్చి 2026 నాటికి పనులు పూర్తి కావాలని అన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి అక్టోబర్ తర్వాత చెక్ డ్యాం పనులు ప్రారంభించాలని అన్నారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ సర్వే త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సంబంధించి జీపి బిల్డింగ్స్ భూ సమస్య ఉన్నట్లయితే అక్కడ రద్దు చేసి మరో చోట ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రఘునాథ పాలెం మండలంలో చేపట్టిన ఎస్టి హస్టల్ 90 శాతం పూర్తయిందని, వీటి పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఓ ఏ.శ్రీనివాస్, డిఆర్డీవో సన్యాసయ్య, డిడబ్ల్యుఓ రాంగోపాల్ రెడ్డి, ఎస్ఇలు యాకోబు, వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., ఇరిగేషన్, మునిసిపల్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పి.వి.ఎన్ కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించాలి : ఐఎన్టీయూసీ

- బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్




**సత్తుపల్లి సెప్టెంబర్11(ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలోని ఉద్యోగుల నివసిస్తున్నటువంటి పి.వి.ఎన్ సింగరేణి కాలనీ ప్రారంభించి, సుమారు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కాలనీలో నిర్మానించిన షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించకపోవడం వల్ల ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం వెంటనే కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించాలని అన్నారు. ఉద్యోగుల సౌకర్యార్థం షాపింగ్ కాంప్లెక్స్ లో సూపర్ మార్కెట్ ,వెజిటేబుల్ మార్కెట్ ,గ్యాస్ ఏజెన్సీ లాంటి వివిధ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కాలనీ నుండి ఉద్యోగులు ఏ అవసరం వచ్చినా సుమారు ఐదు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు.

## ఆర్టీసీ బస్ ఢీకొని వ్యవసాయ కూలి మృతి

- పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబం..

**కల్లూరు సెప్టెంబర్ 11 ప్రజా జ్యోతి :** ఆ కుటుంబానికి పెద్ద దిక్కు ఆయనే రెక్కాడితే డొక్కాడని జీవితాలలో ఆర్టీసీ రూపాన కుటుంబాన్ని కాటు వేసింది గురువారం కల్లూరు మండల పరిధిలోని మధిర రూట్ తెల్లగారం అడ్డరోడ్డు వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండ గ్రామానికి చెందిన జూపల్లి లక్ష్మీనరసు అనే వ్యవసాయ కూలీ తెల్లగారం నుండి చిన్న కోరుకొండి వెళ్తూ ఉండగా తెల్లగారం అడ్డరోడ్డు వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది సంఘటన స్థలంలో స్థానికులు జరిగిన ఘోరాన్ని చూసి వెంటనే కల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు తెలుపగా పూర్తి వివరాలను సేకరించి పెనుబల్లి లోని మార్చరీ కి మృత దేహాన్ని తరలించిన సంఘటన చోటుచేసుకుంది.



